క్లుప్తంగా

రాకపోకలకు ఇబ్బంది లేకుండా డ్రెయినేజీ నిర్మించాలి


డ్రెయినేజీ కాలువ పరిశీలిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపల్ కేంద్రం లోని అర్బన్ కాలనీలో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద నూతనంగా చేపట్టిన డ్రెయినేజీ కాలువ డిజైన్ మార్చి ప్రజల రాకపోకలకు ఇబ్బంది జరగకుండా నిర్మించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కాలువ నిర్మాణ పనులు పరిశీలించి మాట్లాడారు. వారిలో రియాజ్, తరుణ్, సాజిద్, విక్రమ్, పవన్, సంజయ్ తదితరులున్నారు.

పోరాటానికి సిద్ధం కావాలి

మోత్కూరు : మోత్కూరి ప్రకాశం శర్మ ఆశయంతో నేటి యువత మతోన్మాద విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం బుజిలాపురం గ్రామంలో మాంద్ర చంద్రయ్య, కూరపాటి రాములు అధ్యక్షతన ప్రకాశం శర్మ సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, పార్టీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మోత్కూరు నరహరి శర్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, రైతు సంఘం నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం, అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, సత్యనారాయణ, చింతల కృష్ణారెడ్డి, దడిపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు

రామన్నపేట: వెల్లంకి ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు గురువారం ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయుడు భిక్షం రెడ్డి, బోయ రాములు, వెంకటగిరి, కుమార్‌లను విద్యార్థులు పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ నకిరేకంటి అశోక్, తాటిపాముల స్వామి, కర్రె రాజు, జువ్వగోని మధు పాల్గొన్నారు.

కొత్త రుణాలు అందించాలి

ఆలేరురూరల్: రబీ సీజన్‌లో రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ కోరారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రైతు బీమా కల్పించి, వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చొడబోయిన కనకయ్య, పరుశరాములు, బొడ్డు ఆంజనేయులు, వీరయ్య, వెంకటేష్, రవి పాల్గొన్నారు.

బలరాంకు నివాళి

మోత్కూరు: ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నేత నల్లబెల్లి బలరాం మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరని లోటని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కెనపల్లి వెంకటాచారి అన్నారు. గురువారం మోత్కూరు ప్రాంతీయ కార్యాలయంలో బలరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి అన్నారం సత్తయ్య, సీనియర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీరు బాటిల్‌లో సిగరెట్ పీకలు


బీరు బాటిల్‌లో ఉన్న సిగరెట్ పీక

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని వైన్ షాపులో గురువారం ఓ యువకుడు తీసుకున్న బీరు బాటిల్‌లో సిగరెట్ పీకలు కనిపించాయి. ఈ విషయంపై వైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని యువకుడు పేర్కొన్నాడు. దీంతో మరికొంత మంది యువకులతో కలిసి వైన్స్ ఎదుట నిరసన తెలిపాడు.

108 వాహనంలో ప్రసవం


శిశువును చూపుతున్న 108 ఈఎంటీ

అడ్డగూడూరు: మండల పరిధిలోని మానాయికుంట గ్రామానికి చెందిన మెరుగు మానస గురువారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా.. 108కు సమాచారం ఇచ్చారు. వాహనంలో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో ప్రసవించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

రైతుల కళ్లలో ఆనందం


తుర్కపల్లిలో రైతుతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య


వలిగొండలో ఎద్దుల బండిపై ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

• ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం(తుర్కపల్లి): రుణమాఫీతో రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రుణమాఫీ వేడుకలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రైతు రుణమాఫీ చేశారన్నారు. అంతకుముందు రైతులతో కలసి మండల కేంద్రం నుంచి రైతు వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

కాంగ్రెస్ సర్కార్ రైతును రాజు చేసింది

బొమ్మలరామారం: వ్యవసాయాన్ని పండుగ చేస్తూ రైతును రాజు చేసింది కాంగ్రెస్ సర్కారేనని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. గురువారం బొమ్మలరామారం మండలంలోని మల్యాల గ్రామం రైతు వేదికలో నిర్వహించిన రుణమాఫీ సంబరాల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏడీఏ పద్మావతి, ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఏఓ పద్మ, పశువైద్యాధికారి సునీత, ఏఈఓలు పాల్గొన్నారు.

చౌటుప్పల్: పంట రుణమాఫీతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని జైకేసారం క్లస్టర్ పరిధిలోని కుంట్లగూడెం గ్రామం రైతువేదికలో మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, ట్రాన్స్‌కో ఏఈ సతీష్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మాజీ సింగిల్‌విండో చైర్మన్లు వెల్గ రాజశేఖర్‌రెడ్డి, చీరిక సంజీవరెడ్డి, చెన్నగోని అంజయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామ రైతు వేదికలో గురువారం సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులు వీక్షించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సబిత, వ్యవసాయాధికారి రాజేష్ కుమార్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అరుణ, పీఏసీఎస్ డైరెక్టర్ కోల లింగం, ఎమేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గుండాల: గుండాల మండల కేంద్రంలో గురువారం రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు వేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండీ షరీఫొద్దీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రూ.లక్ష రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతువేదికలో అధికారులు, రైతులు గురువారం తిలకించారు. కార్యక్రమంలో ఆలేరు ఏడీఏ వెంకటేశ్వరావు, ఐబీ డీఈ సునిల్‌ప్రసాద్, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా పాల్గొన్నారు.


బొమ్మలరామారంలోని రైతువేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మోటకొండూర్: మండలంలోని చాడ క్లస్టర్ రైతువేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని గురువారం రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు జహంగీర్, బాలయ్య పాల్గొన్నారు.

రామన్నపేట: రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని గురువారం రామన్నపేట రైతువేదికలో అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, వ్యవసాయాధికారిణి పద్మజ, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ భిక్షంరెడ్డి, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి, ఏఈఓలు దయాకర్, శ్వేత, నవనిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య పాల్గొన్నారు.

మోత్కూరు: రుణమాఫీతో రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలోని రైతు వేదికలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ స్వప్న, ఏఈఓ గోపినాథ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్ అన్నారు. గురువారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని భీమనపల్లి రైతువేదికలో రైతులతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని తిలకించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏజాజ్ అలీఖాన్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామంలో గురువారం రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, నాయకులు పింగళ్‌రెడ్డి, శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, బాలకృష్ణ, నరేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండల పరిధిలోని అనాజిపురం క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో రైతు రుణమాఫీని అధికారులు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజిరెడ్డి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపీఓ ఎస్.పావని, పాల సంఘం చైర్మన్ ఎదునూరి మల్లేశం, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాశం శివానంద్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతు రుణమాఫీ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ ఉమారాణి, తహసీల్దార్ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఏఈఓలు పరశురాం, అరుణ, వినయ్, శివ తదితరులున్నారు.

రైతుల భవిష్యత్ కోసమే రుణమాఫీ

వలిగొండ: రైతుల బంగారు భవిష్యత్ కోసమే ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ అన్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులు నిర్వహించిన ర్యాలీ, రుణమాఫీ సంబురాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే రైతులతో కలిసి డ్యాన్స్ చేశారు. సీఎం వీడియో సందేశాన్ని కలెక్టర్ హనుమంతు కే.జెండగేతో కలిసి వీక్షించారు. కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ. రైతుల సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నంబర్ 08685 293312 ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ, మండల ప్రత్యేక అధికారి జగన్నాధరావు, డివిజనల్ వ్యవసాయ అధికారి దేవిసింగ్, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు తంగళ్లపెల్లి రవి కుమార్, మాజీ ఎంపీపీ రమేష్, మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం


భువనగిరిటౌన్: పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


చౌటుప్పల్: సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తదితరులు

భువనగిరిటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసిన నేపథ్యంలో గురువారం భువనగిరిలోని రైతు బాజర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీలకు ఆ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు.

భువనగిరి రూరల్: రైతురుణ మాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు గురువారం భువనగిరి మండలంలోని అనాజిపురం రైతు వేదికలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోటకూరి వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పాశం శివానంద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వెంకటేష్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత పాల్గొన్నారు.

చౌటుప్పల్: రైతు రుణమాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతాంగం ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో మాజీ చైర్మన్ వెల్గ రాజశేఖర్‌రెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.లక్ష రుణమాఫీ పట్ల హర్షిస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైకుంఠద్వారం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్‌యాదవ్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, బండారు ప్రకాశ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: రైతు రుణమాఫీ సందర్భంగా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలో గురువారం టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కోకన్వీనర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు, ప్రజలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గౌడ సంఘం సభ్యులకు కాటమయ్య రక్షక కిట్లు (గౌడ మోకు) పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిన్న మల్లయ్య, రాజాలు, మధుసూదన్, పల్లె బాలరాజు, మల్లయ్య, ఐలిశ్రీను, కొరుటూరి సిద్దులు, భాస్కర్, లింగం, సిద్దులు, సోములు, సత్తి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: ఇచ్చిన హామీ మేరకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం అడ్డగూడురులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్, మాజీ జెడ్పీటీసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రుణమాఫీ చేసిన నేపథ్యంలో గురువారం ఆత్మకూరులోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కండడి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పాల్గొన్నారు.

రాజాపేట: ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో రాజాపేట మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో గురువారం కాంగ్రెస్ నాయకులు, రైతులు గురువారం సంబరాలు చేసుకున్నారు. సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆలేరు మండలంలోని కొలనుపాక రైతు వేదికలో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞత సభ నిర్వహించారు. ఆలేరు మండల పరిధిలో మొదటి విడతలో 1,878 మంది రైతులు రుణమాఫీకి లబ్ధి పొందారని ఏఓ దీప్తి తెలిపారు. ఆలేరు పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్, మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మిప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ మల్లేశం, భాస్కర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో చిన్నారులకు పౌష్టికాహారం

రాజాపేట: అంగన్‌వాడీల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణ అన్నారు. గురువారం రాజాపేట మండలంలోని నెమిల, కుర్రారం, రాజాపేట, రేణికుంట, బేగంపేట, పారుపల్లి, చల్లూరు, కాల్వపల్లి, పాముకుంట తదితర గ్రామాల్లో అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–1 ఆధ్వర్యంలో గురువారం అమ్మ మాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, అంగన్‌వాడీ టీచర్ ఎం. జంగమ్మ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని ఉత్తటూరు గ్రామంలో గురువారం అమ్మమాట– అంగన్‌వాడీ బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రెండున్నర ఏళ్లలోపు పిల్లలను గుర్తించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి విఠల్, అంగన్‌వాడీ టీచర్ మంజుల పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు(ఎం): అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు మోత్కూరు సీడీపీఓ జోత్స్న అన్నారు. గురువారం ఆత్మకూరు మండలంలోని పల్లెర్లలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు అండాలు, మాధవి పాల్గొన్నారు.

మురుగు కాల్వలు, సీసీరోడ్లు నిర్మించాలి

మోత్కూరు: మోత్కూరు పట్టణంలోని సుందరయ్య కాలనీలో మురుగు కాల్వలు, సీసీ రోడ్లు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయన సుందరయ్య కాలనీలో పర్యటించారు. కాలనీని పాలక వర్గం నిర్లక్ష్యం చేస్తోందని, ఈ నెల 22, 23 తేదీల్లో నిరాహార దీక్ష చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మటూరి బాలరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యురాలు రాములమ్మ, పట్టణ కార్యదర్శి రాములు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సీపీఎం పోరుబాట

చౌటుప్పల్ : సీపీఎం ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో గురువారం పోరుబాట నిర్వహించారు. వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ, నాయకులు ఎండీ పాష, దాసు, కరుణాకర్, స్వామి, కృష్ణ, రామచంద్రం, యాదయ్య, సత్తయ్య, భిక్షపతి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట: కక్కిరేణిలో సీసీరోడ్డుపై నిలిచిన నీటిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కక్కిరేణిలో..

రామన్నపేట: మండలంలోని కక్కిరేణి గ్రామంలో గురువారం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిశీలించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యుడు వేముల సైదులు, కన్నెబోయిన యాదయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

చౌటుప్పల్ : కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జనసేన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొనిదల నాగబాబు అన్నారు. చౌటుప్పల్‌కు చెందిన జనసేన క్రియాశీల కార్యకర్త సంగం చంద్రశేఖర్ ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబసభ్యులకు రూ.5లక్షల పార్టీ బీమా చెక్కును గురువారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్, రాధ రాజలింగం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోకుల రవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పర్నె శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్త కుటుంబానికి పార్టీ బీమా చెక్కు అందజేస్తున్న నాగబాబు

చదువుకు దూరం కాకూడదు

భువనగిరి రూరల్: గ్రామీణ విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకూడదని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. బస్వాపూర్ మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం ఆయన వారసులు బెజ్జంకి నరోత్తంరెడ్డి, బెజ్జంకి మాణిక్‌రెడ్డి, సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్నలు అందించిన రూ.50వేల నగదును గురువారం బస్వాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మెరిట్ స్కాలర్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.కృష్ణవేణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కొండమడుగు నాగమణి, మెరిట్ స్కాలర్‌షిప్ దాతలు సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్న, కుమారి రుచిక, మచ్చ ఉపేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూములు కేటాయించొద్దు

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్ నారాయణపురంలోని మండల కేంద్రంలోని సర్వే నంబర్ 255లోని ప్రభుత్వ భూమిని పోలీస్ బెటాలియన్‌కు కేటాయించొద్దని అఖిలపక్షం నాయకులు, ఆ భూమిలో సాగులో ఉన్న రైతులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. 70 సంవత్సరాలుగా 130 కుటుంబాలకు చెందిన పేదలు అ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. వారిలో నాయకులు శ్రీనివాస్, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, గుంటోజు శ్రీనివాసచారి, దూడ యాదిరెడ్డి, నర్రి నరసింహ, తెలంగాణ భిక్షం, ఎడ్ల సత్తయ్య, వలిగొండ యాదయ్య, రైతులు మెగావత్ నరసింహ, నేనావత్ లక్ష్మణ్, చిలువేరు పెంటయ్య, నరసింహ, నారాయణ, సత్తయ్య, ఉబ్బు రాములు, రవి తదితరులున్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, అఖిలపక్షం నాయకులు

సంక్షిప్త సమాచారం

• ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేష్

భువనగిరిటౌన్: తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భువనగిరికి చెందిన కుతడి సురేష్ నియామకమయ్యారు. ఈమేరకు గురువారం నియామకపత్రాన్ని సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు శ్రీరామ్ సదానందం, రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతడి రవికుమార్‌లు సురేష్‌కు అందజేశారు.

• హామీలు అమలు చేయాలి

గుండాల: ముదిరాజ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. వారిలో సంఘం మండల అధ్యక్షుడు నాగారపు రమేష్, ఉపాధ్యక్షుడు గడుగు నర్సింహ, యూత్ అధ్యక్షుడు యాట రాజు, లక్ష్మయ్య, అంజయ్య, రేణయ్య, సందీప్, మధు, సత్తయ్య, ఆంజనేయులు, మల్లయ్య ఉన్నారు.

• స్కూల్ బ్యాగుల పంపిణీ

గుండాల: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గుండాల గ్రామానికి చెందిన కాసాని రామకృష్ణ, పలువురు యువకులు విద్యార్థులకు స్కూల్ బ్యాగులతో పాటు పరీక్ష ప్యాడ్లను గురువారం అందజేశారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, సీఆర్‌పీ లింగయ్య, కొడపర్తి సాయి, రమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

• సీసీరోడ్డు నిర్మించాలి

వలిగొండ: స్థానిక చెరువు కట్ట నుంచి రైల్వే స్టేషన్ వరకు ఉన్న మట్టి రోడ్డును సీసీగా మార్చాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. గురువారం చెరువు కట్ట నుంచి రైల్వే స్టేషన్ కు వెళ్లే దారిలో గుంతలమయమైన రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో కూర శ్రీనివాస్, గర్దాసు నరసింహ, సత్తయ్య, ఎండీ షహీద్ పాల్గొన్నారు.

• 20న నిరుద్యోగ మహాధర్నా

వలిగొండ: నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ కోరారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

• బస్ డిపో ఏర్పాటుకు స్థల పరిశీలన

మోత్కూరు: మోత్కూరు బస్ డిపో ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గురువారం మున్సిపల్ కేంద్రంలోని పలు స్థలాలను పరిశీలించారు. కార్యక్రమంలో నల్లగొండ డిప్యూటీ ఆర్ఎం మాధవి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, గుట్ట డిపో సీఐ ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత భర్త లక్ష్మీనర్సింహారెడ్డి తదితరులున్నారు.

• సత్ప్రవర్తన కలిగి ఉండాలి

భూదాన్‌పోచంపల్లి: దొమ్మర కుటుంబాలు తమ వృత్తిని వీడి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో నివాసం ఉంటున్న దొమ్మర కుటుంబాలకు అవగాహన కల్పించారు. అనంతరం 26 మందిని బైండోవర్ చేసి తహసీల్దార్ శ్రీకాంత్ ఎదుట హాజరుపర్చారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

• 21న ఉచిత వైద్యశిబిరం

రామన్నపేట: మండల కేంద్రంలోని మదర్‌థెరిసా హైస్కూల్ ఆవరణలో ఈనెల 21న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ ఇమ్మానుయేల్ గురువారం తెలిపారు. కంటి, చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

• ఉత్సవాలను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 21న నిర్వహిస్తున్న గురుపౌర్ణమి మహోత్సవాలను జయప్రదం చేయాలని దేవాలయ కమిటీ అధ్యక్షుడు కడవేరు వెంకటేశం అన్నారు. గురువారం దేవాలయంలో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో భోగ విజయకుమార్, సీతాకృష్ణ, దోర్నాల శ్రీనాథ్, ముసునూరి యాదగిరి, దోర్నాల కరుణాకర్, ముదిగొండ యాదగిరి, మిర్యాల వెంకటేశం, రవ్వ లక్ష్మయ్య, వలందాసు శోభ, సకినాల జయమ్మ, బల్లా దుర్వాసులు పాల్గొన్నారు.

• వాటర్ ప్లాంట్‌ను వినియోగించుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను క్లబ్ అధ్యక్షుడు కన్నన్ గురువారం ప్రారంభించారు. గ్రామస్తులు వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరె స్వరూప మల్లేష్ గౌడ్, రోటరీ క్లబ్ సెక్రటరీ సీవీ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జగదీప్, వెంకటేశ్వర్ రావు, కోఆర్డినేటర్ కిషోర్, డైరెక్టర్ దుర్గా ప్రసాద్, బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

• కాటమయ్య కిట్లు అందించాలి

మోత్కూరు: గీత కార్మికులందరికీ కాటమయ్య కిట్లు పంపిణీ చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య కోరారు. గురువారం మోత్కూరు గీత పారిశ్రామిక సహకార సంఘంలో బీసు సత్తయ్య అధ్యక్షతన గీత పనివారల సంఘం మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు బుర్ర యాదయ్య, అన్నెపు వెంకట్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

• వృత్తి కళాకారులుగా గుర్తించాలి

భూదాన్‌పోచంపల్లి: ఫొటోగ్రాఫర్లను వృత్తి కళాకారులుగా గుర్తించాలని ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి కోరారు. గురువారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన అసోసియేషన్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు దోర్నాల గణేశ్, ఉపాధ్యక్షుడు సీత శ్రవన్, కేమ విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి మక్తాల కృష్ణ, కోశాధికారి రవ్వ నవీన్, సహాయకార్యదర్శి మాచర్ల కృష్ణానంద పాల్గొన్నారు.